05ATP02_05ATP02.qxd 02-01-2025 PM 11:46 Page 1



## చంద్రబాబు సిఎం కావాలన్న కోరిక నెరవేరినందుకు కాలిబాటన శబరిమలకు

### - అయ్యప్పకు మొక్కులు తీర్చుకున్న టిడిపి కార్యకర్త ఆశోక్



ఇరుముడి ధరించి శబరిమలకు వెలుతున్న ఆశోక్

ఓబుళదేవరచెరువు, జనవరి 2, ప్రభాతవార్త : నారా చంద్రబాబు ముఖ్య మంత్రి కావాలన్న కోరిక నెరవేరినందుకు మండలంలోని దొన్నికోట వారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆశోక్ వాల్మీకి కాలిబాటన శబరిమలకు వెళ్లి అయ్యప్పస్వామికి మొక్కులు తీర్చుకున్నాడు. ఈ సందర్భంగా ఆశోక్ ప్రభాతవార్త విలేకరితో మాట్లాడుతూ....2024 శాసన సభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాదించి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, పవన్‌కళ్యాణ్, నారా లోక్‌ష్‌బాబులు శాసనసభలో అడుగుపెట్టాలని కలియుగ దైవం అయ్యప్పకు మొక్కుకున్నానన్నారు. ఇందులో భాగంగా గత నెల డిసెంబర్ 26న ఇరుముడి ధరించి కదిరి నుండి కాలినడక బయలుదేరి ఎనిమిది రోజుల పాటు నడకసాగించి గురువారం శబరిమలకు చేరుకున్నానన్నాడు. తన కోరిక నేరవేరినందుకు అయ్యప్ప స్వామికి ఇరుముడి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆశోక్ తెలిపాడు. ఆశోక్ కాలినడకన శబిరమలకు క్షేమంగా చేరుకుని మొక్కులు సమర్పించినందుకు పలువురు టిడిపి నాయకులు అభినందనలు తెలియచేశారు.

## వెంటనే కరువు భత్యం, మధ్యంతర భృతి ప్రకటించండి - ఎస్‌టియూ నేతలు



: నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, జనవరి 2 ప్రభాతవార్త

ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డిఏలు, 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఎస్కేయూ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ రోజు స్థానినక మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు గోపాల్‌నాయక్ సుబ్బిరెడ్డి చేతుల మీదుగా ఎస్‌టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగ్‌లో ఉన్న డిఏలను, ఐఆర్‌ను ప్రకటించాలని, అలాగే గత ప్రభుత్వం నియమించిన 12వ పిఆర్ కమిషనర్ రాజీనామా చేసినందున వెంటనే పిఆర్‌సి కమిషన్ నియమించి, నిర్ణీత కాలపరిమితిలోపు నివేదిక తెప్పించుకుని, వీలైనంత త్వరగా 12వ పిఆర్‌సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామాంజినేయులు, వీర మహేశ్వర, ఆర్థిక కార్యదర్శి ధనుంజయరెడ్డి, జిల్లా కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు రమణానాయక్, చిట్టెమ్మ, ఉపాధ్యక్షులు చరణ్, ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, బోగాధిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చైర్మన్‌లకు పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణా కార్యక్రమం

నంబులపూలకుంట, జనవరి 2 ప్రభాతవార్త

మండల వనరుల కేంద్రంలో గురువారం మండల విద్యాధికారులు బి.గోపాల్‌నాయక్, డి.సుబ్బిరెడ్డి అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌లకు పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాధికారి పాఠశాల యాజమాన్య కమిటీ పాఠశాల సమగ్ర అభివృద్ధికి దోహదపడాలని, మధ్యాహ్న భోజనంపై పర్యవేక్షణ చేయాలని సూచించటం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల యాజమాన్య కమిటీ విధి విధానాలు, ఎన్నిక, సమావేశాల నిర్వహణ, బాలల హక్కులు, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, సమకాలిన సమస్యల మీద శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశ:లో డిఆర్‌పిలు రామాంజినేయులు, బాబావలి, రెడ్డప్ప పాల్గొన్నారు.

## బైక్ రేసింగ్ చేస్తూ పట్టుబడ్డ నలుగురు యువకులు

### - డిఎస్పీ ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్



బైక్ రేసింగ్‌కు పాల్పడిన వారికి కౌన్సిలింగ్ ఇస్తున్న డిఎస్పీ

కదిరి, జనవరి 2 ప్రభాతవార్త

కదిరి పట్టణంలోని హిందూపురం, అనంతపురం రహదారి(నూతనంగా నిర్మిస్తున్న ఔటర్ రింగ్‌రోడ్డు)లో బైక్ రేసింగ్ చేస్తున్న యువకులను అదుపులోకి తీసుకుని మూడు బైకులు సీజ్ చేస్తున్నట్లు డిఎస్పీ శివనారాయణస్వామి, సిఐ డివి నారాయణరెడ్డిలు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు గురువారం పట్టణ శివారులోని నూతనంగా నిర్మస్తున్న రింగ్‌రోడ్డుపై సుమారు 10 మంది యువకులు అతివేగంగా, నిర్లక్ష్యంగా బైక్ రేసింగ్ చేస్తుండగా తమ సిబ్బంది రైడ్ చేసి బైక్ రేసింగ్ చేస్తున్న నలుగురు యువకులు, 3 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. పట్టుబడ్డ నలుగురు యువకుల తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి డిఎస్పీ, సిఐ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేసి తహశీల్దారు వద్ద బైండోవర్ చేశామన్నారు. సీజ్ చేసిన బైకులను మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్‌కు అప్పగించినట్లు తెలిపారు.

## సిఐకి శుభాకాంక్షలు తెలిపిన వాల్మీకి విద్యా సంస్థల డైరెక్టర్ అనిల్

కదిరి, జనవరి 2 ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని స్థానిక అప్‌గ్రేడ్ సిఐ నిరంజన్‌రెడ్డికి వాల్మీకి విద్యా సంస్థల డైరెక్టర్ పాలవల అనిల్‌కుమార్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అప్‌గ్రేడ్ సిఐ కార్యాలయంలో సిఐ నిరంజన్‌రెడ్డికి, రూరల్ సిఐ కార్యాలయంలో సిఐ నాగేంద్ర, తనకల్లు ఎస్ఐ గోపిలకు ప్రత్యేక 2025 సంవత్సరం డైరీలు, స్వీట్‌బాక్సులు, పూల బొకేలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనిల్‌కుమార్‌రెడ్డితోపాటు శ్రీనాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిఐకి శుభాకాంక్షలు తెలుపుతున్న అనిల్ కుమార్‌రెడ్డి

## ఏపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



. క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అమడగూరు, జనవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గురువారం ఏపిటిఎఫ్ క్యాలెండర్లతో పాటు డైరీని ఆవిష్కరించారు. మండల విద్యాశాఖాధికారి జిలాన్‌బాష ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూలకుంటపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగయ్య, తుమ్మల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, చినగానిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, ఏపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.నారాయణ, మాజీ స్టేట్ కౌన్సిలర్ తలమర్ల నరసింహులు, శ్రీనివాసులు, ఇమామ్‌సాబ్, తదితర ఉపాధ్యాయులు, మండల వనరుల కేంద్ర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌జీవో కాలనీ నగరపాలికెకు బదిలీ చేయాలంటూ ఉద్యోగుల ప్రతిఘటన



హౌసింగ్ బోర్డు కార్యాలయం వద్ద ప్రతిఘటన చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

బళ్లారి, జనవరి02, ప్రభాతవార్త; కర్ణాటక గృహ నిర్మాణ మండలి బళ్లారి కార్యాలయం వద్ద ప్రభుత్వ ఉద్యోగులు గురువారంనాడు ప్రతిఘటన చేపట్టారు. నగరశివారులో ముండ్రగి వద్ద నిర్మించిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గృహనిర్మాణ సంఘం కాలనీని మహానగరపాలికెకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గృహ నిర్మాణ సహకార సంఘం, కర్ణాటక గృహ మండలి సంయుక్తాధ్వర్యంలో 40;60 నిష్పత్తిలో విభజించబడిన ముండ్రగి ఎన్‌జీవో లేఅవుట్ గృహ మండలి నుంచి నివేషణ స్థలాలు రిజిస్ట్రేషన్ జరిగి రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు సదరు కాలనీ నగరపాలికెకు బదిలీ జరగలేదని, ఫలితంగా కాలనీలో నీటి సౌలభ్యం లేక ముళ్ల చెట్లు పెరిగి స్వచ్ఛత లేకుండా పోయిందని, మహానగరపాలికెకు ఈ కాలనీని అప్పగిస్తే అన్ని సౌలభ్యాలు తమకు అందుతాయని, తాము నివసించేందుకు ఇళ్లు నిర్మించుకుంటామని ఉద్యోగులు డిమాండ్ చేశారు. మరోవైపు కాలనీలో ఉద్యానవనాల కోసం కేటాయించిన స్థలాల్లో పార్కుల నిర్మాణం కూడా జరగలేదని, ముఖ్యంగా తాగునీటి వ్యవస్థ లేకపోవడంతో ఇళ్లు నిర్మించుకునేందుకు వీలు లేక లేఅవుట్ మొత్తం శిథిలావస్థకు చేరుకుందని వాపోయారు. ప్రభుత్వ ఉద్యోగుల కాలనీగా నామకరణం జరిపి సౌలభ్యాలు కల్పించాలని, 15 రోజుల్లోగా కర్ణాటక గృహ మండలి నగరపాలికెకు తమ హౌసింగ్ లేఅవుట్‌ను అప్పగించకపోతే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని సంఘం అధ్యక్షుడు డా.ఎం.టి.మల్లేష్, పదాధికారులు తెలిపారు.

## బాలల హక్కుల రక్షణ మనందరి బాధ్యత

### - కర్ణాటక రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ సభ్యుడు శశిధర్ కోసంబి



సభలో మాట్లాడుతున్న బాలల హక్కుల రక్షణ కమిషన్ సభ్యుడు శశిధర్ కోసంబి

బళ్లారి, జనవరి02, ప్రభాతవార్త; బాలల హక్కుల రక్షణ మనందరి బాధ్యత అని, ప్రతి బిడ్డకు విద్యాభ్యాసం కల్పించి పిల్లల సర్వతోముఖాభివృద్ధికి సహకరించాలని కర్ణాటక రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ సభ్యుడు శశిధర్ కోసంబి తెలిపారు. స్థానిక జిల్లా పంచాయతీ సభా భవనంలో పాఠశాలలో విద్యతోపాటు రక్షణ అనే అంశంపై పిల్లలతో ముక్త సంవాదం, విజ్ఞప్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. ప్రతి బిడ్డకు జన్మ పొందడంతోపాటు జీవించే, ఉత్తమ ఆరోగ్యం, పౌష్టికాహారం పొంది, దేశ పౌరుడిగా గుర్తింపు పొంది బతికే హక్కు ఉన్నదన్నారు. అదేవిధంగా విద్య పొంది ఉన్నతస్థాయిలో బతికే హక్కు ఉన్నదన్నారు. ఉచిత, తప్పనిసరి విద్య 21ఏ రాజ్యాంగంలోని హక్కుగా ఉన్నదని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత భోజనం, యూనిఫాం, పౌష్టికాహారంతో నాణ్యమైన విద్యాభ్యాసం ఇస్తున్నారని, తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై మంచి అభిప్రాయం కల్పించే దిశలో ఉపాధ్యాయులతో పాటు ప్రభుత్వ శాఖల అధికారులు కూడా శ్రమించాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంలో పలువురు విద్యార్థులు పాల్గొని తమ సమస్యలను వివరించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంలో జిల్లా ఏఎస్పీ నవీన్‌కుమార్, జిల్లా కార్మిక అధికారి సిద్ధప్ప, స్త్రీ, శిశు అభివృద్ధి అధికారి జలాలప్ప, జిల్లా బాలల రక్షణాధికారి ఎలేనాగప్ప, బీఈఓ సిద్ధలింగమూర్తి, సిటీ డీయస్పీ నందారెడ్డి, తదితర వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని సిపిఐ నాయకుల వినతి



వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

పుట్లూరు, జనవరి 2 ప్రభాతవార్త

మండలంలోని ఓబులాపురం గ్రామంలోని కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ నాయకులు గురువారం రెవెన్యూ సదస్సులో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ కాలనీలో గత 20 ఏళ్ల క్రితం సిసి రోడ్డు వేసి డ్రైనేజి కాల్వలు వేయలేదని దీంతో చిన్నపాటి వర్షం వచ్చినా కుళాయిల వద్ద లీకేజి అయిన నీరు అలాగే ఇళ్లలోని వేస్ట్ నీరు బజారులో ప్రవహిస్తూ బురదమయంగా మారుతోందన్నారు. దీంతో ఈ రహదారిలో వృద్ధులు తిరగాలంటే భయపడతున్నారన్నారు. వర్షం నీర ఎక్కడికి వెళ్లలేక ఊరి మధ్యనే నిలిచి కుంటను తలపిస్తోందన్నారు.

దీంతో చుట్టుపక్కల వారు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావునా కాలనీలో సిసి రోడ్లు వేసి డ్రైనేజి ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గ్రామంలో కొంత మంది పెత్తందారులు గతంలో ఒకరిపేరు మీద వున్న భూములు మరొకరి పేరు మీద మార్పులు చేర్పులు చేయించి దళితుల మధ్యన చిచ్చు పెట్టి నిజమైన అర్హులకు తెలియకుండా ఆన్‌లైన్ చేయించి పాసుపుస్తకాలు ఇప్పించడం జరిగిందని ఆ భూములు రికార్డు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన లిబ్దిదారులకు రెవెన్యూ రికార్డుల్లో భూములు నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె.బాబు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కె.సురేంద్ర, ఎం.నారాయణ, జి.బాలనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఇన్‌చార్జ్ ఎంపిడిఒ



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపిడిఒ

యల్లనూరు, జనవరి 2 ప్రభాతవార్త

మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఇన్‌చార్జ్ ఎంపిడిఒ వాసుదేవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల హాజరు శాతం పెంచాలని ఎవరైతే పనులను వస్తారో వారి పేర్లను మస్టర్‌లో వుంచాలని బినామీ పేర్లు వుండరాదన్నారు. పని గంటలు పెంచి కూలీలు పెరిగేలా చూడాలని ఆయన ఫీల్డ్ అసిస్టెంట్ అంజన్‌కుమార్‌రెడ్డిని ఆదేశించారు.

## ప్రధాన రహదారిపై అడ్డంకులు తొలగించండి



ఎంపిడిఒ వీర్రాజుకు వినతిపత్రం అందచేస్తున్న నాగిరెడ్డి

యాడికి, జనవరి 2 ప్రభాతవార్త

తమ ఇంటి ముందు ప్రధాన రహదారిపై వుంచిన బండరాళ్లను, ఎద్దులబండిని తొలగించాలని కోర్టు నుండి ఆర్డర్ తెచ్చినా కూడా సదరు ఆక్రమణదారులు వాటిని తొలగించకపోవడంతో తరుచూ ప్రమాదాలు నెలకొంటున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని తొలగించాలని కోరుతూ గురువారం ఎంపిడిఒ వీర్రాజుకు తూట్రాళ్లపల్లి గ్రామానికి చెందిన రైతు వెంకటనాగిరెడ్డి వినతిపత్రం అందచేసి ఫిర్యాదు చేశారు. ఇలాంటి అర్జీలు గతంలో మూడుమార్లు ఇచ్చినా అధికారులు పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి, జనవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రం కమలపాడురోడ్డు రాఘవేంద్రకాలనీలోని అగాపే ఆశ్రమంలో గురువారం తాడిపత్రి పట్టణానికి చెందిన పావురాల శీనయ్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. తమ తల్లిదండ్రులు సారమ్మ, ఆనందయ్యల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శీనయ్య కుటుంబసభ్యులు రాజేష్, పుల్లయ్య, ఫాస్టర్ ప్రకాష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై అప్రమత్తంగా ఉండండి - సిఐ



సిఐ సత్యబాబు

యల్లనూరు, జనవరి 2 ప్రభాతవార్త

మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై అప్రమత్తంగా వుండాలని రూరల్ సిఐ సత్యబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన స్థానిక పోలీసుస్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతూ గ్రామాల్లో ఏవైనా సమస్యలు వుంటే వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే గ్రూప్ రాజకీయాలు, రౌడీయిజం, ఫ్యాక్షన్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. అలా కాకుండా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాలని తెలిపారు. అనంతరం పెండింగ్‌లో వున్న కేసుల గురించి ఏఎస్ఐలు సంపత్, శ్రీనివాస్‌గౌడ్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శంకర్‌నారాయణ, కానిస్టేబుళ్లు బాలరాజు, నవీన్ పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్‌లో కిషోరీ వికాసం - బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

పట్టణంలోని నందలపాడులో వున్న ఏపి మోడల్ స్కూల్‌లో గురువారం కిషోరీ వికాసం - బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాడిపత్రి మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, డిఎస్‌పి రామకృష్ణుడు, ఐసిడిఎస్ అధికారిణి షాజిదాబేదం, డాక్టర్ సుమన్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం నేరమన్నారు. బాల్య వివాహాలు, బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని వారు ప్రతిజ్ఞ చేయించారు.

## అనారోగ్యంతో గుర్తుతెలియని వృద్ధుడు మృతి



మృతి చెందిన వృద్ధుడు

తాడిపత్రిటౌన్, జనవరి 2 ప్రభాతవార్త

అనారోగ్యంతో గుర్తుతెలియని వృద్ధుడు పట్టణంలోని బస్టాండ్‌లో మృతి చెందాడు. వృద్ధుడు బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తూ వుండేవాడని తెలిసింది. మృతునికి 65 నుండి 70 సంవత్సరాల వయసు వుంటుంది. మృతుని ఆచూకి తెలిసిన వారు తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్ సిఐకి లేదా ఎస్ఐకి సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన తహాశీల్దార్, సిబ్బంది




జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసిన మండల అధికారులు

యల్లనూరు, జనవరి 2 ప్రభాతవార్త

నూతన సంవత్సరం పురస్కరించుకుని అనంతపురంలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను యల్లనూరు తహాశీల్దార్ రాజా, రెవెన్యూ సిబ్బంది కలిసి పుష్పగుచ్చాలు అందచేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ మునేంద్ర, ఆర్ఐ చిన్ననారాయణమ్మ, సీనియర్ అసిస్టెంట్ వాసుదేవరావు, సర్వేయర్ శార్వాణి, విఆర్‌ఒలు వినోద్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఒ కాశెప్ప

యాడికి, జనవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి కాశెప్ప ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అభివృద్ధి పనుల గురించి, మౌళిక వసతులు, తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 02-01-2025 PM 10:57 Page 1



## క్రీడాకారునికి అభినందనల వెల్లువ

**బత్తలపల్లి, జనవరి 2 ప్రభాతవార్త**



క్రీడాకారుల్ని అభినందిస్తున్న దృశ్యం

స్కూల్ గేమ్స్ అండర్ 14 క్రికెట్ పోటీలలో అనంతపురం జట్టులో పాల్గొన్న క్రీడాకారునికి అభినందనలు వెల్లువెత్తాయి. గురువారం జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట నాయుడు, పీఈటి లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ కొనసీమ జిల్లా, అమలాపురంలో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 14 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల రామాపురం 9వ తరగతి విద్యార్థి యోగనంద పాల్గొన్నారన్నారు. ఈ పోటీలలో అనంతపురం జట్టు రన్నర్ కప్ గెలవడం జరిగిందన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారునికి తోటివిద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు తెలియజేయజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ కుల గణన అభ్యంతరాల స్వీకరణ గడువు జనవరి 7కి పొడగింపు

**స్వీకరించిన అభ్యంతరాలు జనవరి 11న నమోదు..**

**తుది కుల గణన సర్వే వివరాలు జనవరి 17న వెల్లడి**

**ధర్మవరం రూరల్ జనవరి 02 ప్రభాతవార్త.**



కుల గణ గడువు సమాచారాన్ని తెలుపుతున్న ఎంపీడీవో

ఎస్సీ కుల గణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) డిసెంబర్ 31 స్వీకరణ గడువును జనవరి 07వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ఎంపీడీవో సాయి మనోహర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ ఎస్ఓపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు జనవరి 7వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 11వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 17వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని ఆయన తెలియజేశారు.

## ఎపిటిఎఫ్ క్యాలెండరును ఆవిష్కరించిన ఎంఈఓ



క్యాలెండరును ఆవిష్కరిస్తున్న దృశ్యం

**గుడిబండ జనవరి 2 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎపిటిఎఫ్ క్యాలెండరును ఎంఈఓ రవిచంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఆర్,పిఆర్సీ,డిఎ తదితర ఉపాధ్యాయుల సమస్యలపై ఎపిటిఎఫ్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శి జనార్దన్ రావు సభ్యులు హరికృష్ణ, బంగారులింగ, గాయిత్రి, లక్ష్మీదేవి, వంశీకృష్ణ, రాజేష్, అశోక్, నవీన్ ఉపాధ్యాయులు కరియప్ప, రంగనాథ్, గోవిందరాజులు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ డైరీ,క్యాలెండర్ల ఆవిష్కరణ

**పెనుకొండ జనవరి 2ప్రభాతవార్త**



లాయర్స్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న న్యాయవాదులు

పెనుకొండ పట్టణం లోని బార్ అసోసి యేషన్ నందు గురువా రం ఇండియన్ అసోసి యేషన్ ఆఫ్ లాయర్స్ డైరీ, క్యాలెండర్ల ఆవిష్క రణ జరిగింది అఖిలభారత న్యాయవాదు ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ న్యాయవాది ఎం. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సీనియర్ న్యాయవా దులు, జూనియర్ న్యాయవాదులుకలిసి డైరీ, క్యాలెండర్ల ను ఆవిష్కరిం చడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు శేషగిరిరావు, అబూబకర్, మల్లి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,విశ్వనాథ్, ఆసిఫ్, మదన్మోహన్ రెడ్డి,నరేంద్ర రెడ్డి,జూనియర్ న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు పాల్గొన్నారు.

## గంగినేపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం



ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, జనవరి, 02(ప్రభాతవార్త**

మండల పరిధి లోని గంగినేపల్లి గ్రామంలో గురు వారం, వైద్య సిబ్బంది, డాక్టర్ ప్రశాంతి కుమార్ గారి ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాము, నిర్వహించారు, ఈ సందర్భంగా బి.పి, షుగర్,ఉన్న వారందరికీ రక్త పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు .అలాగే గర్భవతులు, బాలింతలు కొందరు తమ పిల్లలు కు అనారోగ్య సమస్య లు ఉన్న ప్రతి ఒక్కరికి తగిన మందులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, పిల్లలు ఆడుకొనేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, అలాగే, ఎవరికైనా,కంటి సమస్యలు వస్తే దగ్గర లోని గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్లి డాక్టర్ తో చూపించుకో వాలి, అంతే గాని నాటు వైద్యం చేయకూదని ఆలా చేస్తే కంటికి ప్రమాదమని, తెలియజేశారు. ఈ కార్యక్రమం లో,సూపర్వైజర్ వెంకటనారాయన, హెచ్ ఏ, శ్రీనివాసులు, సిహెచ్ఓ, ఐశ్వర్య, ఏఎన్ఎం, కృష్ణమ్మ, ఆశ,రాజేశ్వరి, పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధిపై గ్రామసభ

**అమరాపురం జనవరి 2 ప్రభాతవార్త**



పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు నూనె అందిస్తున్న దృశ్యం



తమ్ముడే పల్లి గ్రామసభ దృశ్యం

మండల కేంద్రం లో ని అమరాపురం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ వాగేష్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి సుధాకర్ సమక్షంలో గురువారం గ్రామ పంచాయతీ అభివృద్ధిపై గ్రామసభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాగేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని ముఖ్యంగా ఆదాయ వనరులపై దృష్టి సారించాలని ఆయన కోరారు. గ్రామపంచాయతీలో పారిశుద్ధం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని పారిశుద్ధ కార్మికులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో కొళాయి పన్నులు, ఇంటి పన్నులు మరియు పారిశుద్ధం అదేవిధంగా గ్రామపంచాయతీ ఆర్థిక అభివృద్ధి పై వివరించారు. అనంతరం సర్పంచ్ చేతుల మీదగా పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు మరియు నూనె సామాగ్రి ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిద్దేశ్వర, వెల్ఫేర్ అసిస్టెంట్ శివన్న పాల్గొన్నారు. తమ్ముడేపల్లిలో సర్పంచ్ సదానంద గౌడ్ గ్రామ కార్యదర్శి మనోహర్ శర్మ గ్రేట్ 5 కార్యదర్శి ఉష స్థానిక నాయకులు నాగోనపల్లి మంజునాథ్ ,తమ్ముడే పల్లి శివలింగప్ప తదితరులు హాలుకూరుగ్రామంలో సర్పంచ్ హనుమక్క ,కార్యదర్శి గౌరమ్మ ,నాయకులు చన్న బసప్ప ,ప్రకాష్ ,శ్రీనివాస్, వలసలో సర్పంచ్ నాగవేణి హితేంద్ర, కార్యదర్శి వీరకరియప్ప, అగ్రహారంలో సర్పంచ్ రామప్ప, కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు సచివాలయ సిబ్బంది ,డిజిటల్ అసిస్టెంట్ షేక్షావలి పారిశుద్ధ్య కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు రేషన్ కార్డు లబ్దిదారుల ధర్నా..!

**-ఏడాది కాలంగా ఎండీయూ వాహనం వీధిలోకి రావడంలేదు**

**-రేషన్ కోసం ఎఫ్‌పీ షాపుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నామని ఆవేదన**



తహశీల్దార్ కార్యాలయం ప్రధాన ద్వారం ముందు బైటాయించి ఆందోళన చేస్తున్న 10వ వార్డు 4వ బ్లాక్ రేషన్‌కార్డు లబ్దిదారులు

**ఉరవకొండ, జనవరి 2 ప్రభాతవార్త**

రేషన్ సరుకుల కోసం పట్టణంలోని 10వ వార్డు 4వ బ్లాక్ పాత బళ్లారి రోడ్డు ప్రాంతానికి చెందిన రేషన్ కార్డు లబ్దిదారులు గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రేషన్ కోసం పడుతున్న



విలేఖరులతో మాట్లాడుతున్న లబ్దిదారులు

ఇబ్బందులను అధికారులకు చెప్పుకోవడానికిగాను మండల తహశీల్దార్ కార్యాలయంకు వచ్చిన లబ్దిదారులు కార్యాలయంలో ఒక్క అధికారి కూడా అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ ప్రధాన ద్వారం ముందు బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు మాట్లాడుతూ దాదాపు ఏడాది కాలంగా మా వీధిలోకి ఎండీయూ వాహనం రావడంలేదని దీంతో రేషన్ సరుకుల కోసం పలు ఎఫ్‌పీ షాపుల చుట్టూ ప్రదిక్షిణలు చేయాల్సి వస్తోందన్నారు. అనేక మంది ఎఫ్‌పీ షాపులవద్దకు వెళ్లినా డీలర్లు సరుకులను పంపిణీ చేయకపోవడంతో నాలుగైదు నెలలుగా రేషన్ సరుకులు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న, మాకు ఇవ్వాల్సి బియ్యం, ఇతర రేషన్ సరుకుల ఎక్కడికెళుతున్నాయని ప్రశి ్నంచారు. ఈ విషయాన్ని అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. ఇప్పుడు అధికారులకు సమస్యలు చెప్పుకుందామని వస్తే కార్యాలయంలో ఒక్క అధికారి కూడా లేరని మాగోడు పటి ంచుకునేవారే లేరని వాపోయారు. అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే జిల్లా అధికారులవద్దకు వెళతామని మహిళలు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే విలేఖరులు రేషన్‌కార్డు లబ్దిదారుల ఆందోళన గూర్చి సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ రాముకు ఫోన్ చేసి వివరించగా ఎండీయూ ఆపరేషన్, ఎఫ్‌పీ షాపు డీలర్లతో మాట్లాడి తగిన చర ్యలు తీసుకుంటామని అన్నారు.

## ధర్మవరంలో 2025 ఉద్యోగాలకు మెగా జాబ్ మేళా...!

**మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో**

**పాల్గొనబోతున్న 90 బహుళ జాతీయ కంపెనీలు...!**

**ధర్మవరం,జనవరి2, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జనవరి 09న గురువారం ఉదయం 900 గంటలకు ధర్మవరం లోని బత్తలపల్లి రోడ్ లో ఉన్న దివితీ కళ్యాణ మండపంలో, దాదాపు 90 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతోందని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని సత్య కుమార్ యాదవ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళా లో బహుళ జాతీయ 90 కంపెనీలు పాల్గొనబోతున్నాయని, ఈ మెగా జాబ్ మేలా ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మెగా జాబ్ మేళాలో టెక్ మహేంద్ర,ఎడుబ్రిడ్జ్ ఇండియా ( ద్విు), హుందాయ్ మోటార్స్, టాటా ఎల్రక్టానిక్స్ లాంటి 90 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనబోతున్నాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /డి. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివి, 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 50 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 9182288465, 9490442576, 9390176421 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు.

## వైసిపి పార్టీ వీడి టిడిపిలోకి చేరిక..!



వైకాపా పార్టీ నుండి టిడిపి లోకి చేరిన వారికి పసుపు కండువ కప్పి పార్టీలోకి అహ్వానిస్తున్న దృశ్యం

**మడకశిర టౌన్ జనవరి 2 ప్రభాతవార్త**

రోళ్ళ మండల పరిధి లోని కాకి గ్రామ పంచాయితీ లో వైఎస్ఆర్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ తిమ్మెగౌడ్, ఉప సర్పంచ్ రాజు, మాజీ సర్పంచ్ సిద్దప్ప,రిటైర్డ్ టీచర్ శివలింగప్ప, పరమేశ్వర ఆధ్వర్యంలో 100 కుటుంబాలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సమక్షం లో వైసిపి పార్టీ ని విడి దాదాపు 100 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు . వారికి పసుపు కండువా వేసి సాదరంగా టిడిపి పార్టీ లోకి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి గారు మరియు మండల కన్వీనర్ దాసిరెడ్డి గారు మరియు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదుకు గడువు పొడిగింపు

**రామగిరి, జనవరి 2 ప్రభాతవార్త**



పేరూరులో సభ్యత్వ నమోదు చేయిస్తున్న టిడిపి నాయకులు

మండలంలో టిడిపి సభ్యత్వ నమోదు తిరిగి వేగవంతం చేపడుతున్నారు. గురువారం మండలంలోని పేరూరు గ్రామంతోపాటు పలు గ్రామాలలో స్థానిక టిడిపి నాయకులు సభ్యత్వ నమోదుపై దృష్టి సారించారు. అధిష్టానం మరో 15 రోజులు సభ్యత్వ నమోదుకు గడువు పొడిగించడంతో స్థానిక నాయకులు దీని దృష్టి సారించి ఇంటింటికి సభ్యత్వ నమోదు చేపడుతున్నారు. మండలంలో నిర్దేశించి లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పేరూరులో అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ లక్ష్మినారాయణరెడ్డి 80 సభ్యత్వాలకు డబ్బులు చెల్లించి సభ్యత్వాలు చేయించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ దాదాపీర్, బూత్ కన్వీనర్ చాంద్‌బాషా, వెల్డింగ్ గంగన్న, దండోరా శ్రీరాములు, ముకుంద, ముత్యాలు, గంగాధర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలి

**- ఉరవకొండ గ్రామసభలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎం.నరసింహులు**

**- తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్న సర్పంచ్ మీనుగ లలిత**

**- 11వ తేదీ నుండి ప్లాస్టిక్ కవర్ల నిషేదం అమలు చేస్తామన్న పంచాయతీ కార్యదర్శి**





గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ ఎం.నరసింహులు, ఆర్‌డబ్ల్యూఎస్ సైట్ ఇంజనీర్ దాక్షాయణితో మాట్లాడుతున్న సర్పంచ్ మీనుగ లలిత

**ఉరవకొండ, జనవరి 2 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చి దాదాపు 8 నెలలు కావస్తోందని అయితే ఇప్పటివరకు కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లను మంజూరు చేయకపోవడంతో అర్హులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వాటి మంజూరుపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎం.నరసింహులు కోరారు. పట్టణంలోని స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో గురువారం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ ఆధ్వర్యంలో గ్రామసభ జరుగగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎం.నరసింహులు మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామసభ జరిగితే వివిధ శాఖల అధికారులు గైర్హాజరయ్యారని ప్రజలు ఎవరికి సమస్యలు చెప్పుకుంటారని అధికారుల తీరు మారాల్సి ఉందన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చి సీసీ రోడ్లకు అనుబంధంగా డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. సర్పంచ్ మీనుగ లలిత మాట్లాడుతూ ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి గ్రామసభ మంచి వేదికని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణంలో వివిధ కాలనీల్లో తాగునీరు కలుషితమవుతోందని వెంటనే చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కోరారు. పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఈనెల 11వ తేదీ నుండి ప్లాస్టిక్ కవర్ల నిషేదంను పక్కాగా అమలు చేస్తామని ప్రజలు సహకరించాలన్నారు. 40 మైక్రాన్ల కంటే తక్కువ మందంవున్న ప్లాస్టిక్ కవర్లను నిషేదిస్తున్నామని వాటిని ఎవరైనా విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్య క్రమంలో వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, చేజాల ప్రభాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ సైట్ ఇంజనీర్ దాక్షాయణి, స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ జయప్రకాష్‌గౌడ్ వివిధ శాఖల క్రిందిస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 4 నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు-డీఈవో జి క్రిష్టప్ప

**- జిల్లాలో 21 కళాశాలలో 6220 మంది విద్యార్థులకు లబ్ధి,**

**- పాఠశాల మెనూనే కాలేజ్ విద్యార్థులకు అమలు**

**కొత్తచెరువు జనవరి 2 ప్రభాతవార్త.**



జిల్లా విద్యాశాఖ అధికారి జి. క్రిష్టప్ప

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరి 4 శనివారం శ్రీ సత్యసాయి జిల్లాలోని 21ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ను అమలు చేయబడు తుందని శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి జి. క్రిష్టప్ప ఓ ప్రకటనలో తెలిపారు ఇందులో భాగంగా జిల్లాలో 21 ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో 6220 మంది ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పాఠశాల విద్యాశాఖ మెనూ పాటిస్తూ విద్యార్థులు సంఖ్య ఆధారంగా కుక్ కం హెల్పర్ణ() ను మండల కమిటీ (జీవో నెంబర్ 94 ఎడ్యుకేషన్ డిస్టిక్ నవంబర్ 25, 2002) ఎంపిక చేయడం జరిగింది. వీటికి సంబంధించిన బియ్యం ,గుడ్లు, చిక్కిలు ఆయా పాఠశాలకు చేరడం జరిగిందన్నారు ఇప్పటికే మండల విద్యాశాఖ అధికారులతో డిసెంబర్ 27వ తేదీన కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించి కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలపై విధివిధానాలు చర్చించడం జరిగింది అన్నారు ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఇప్పటికే జిల్లాఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులకు (డిఐఈఓ) మధ్యాహ్న భోజనంపథకం అమలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపల్స్, ఈవిషయంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ మధ్యాహ్నం భోజన పథకం అమలను విజయవంతం చేయాలని డీఈవో, విద్యాశాఖ అధికారులుకి ఆదేశించారు.

## ఎండియు ఆపరేటర్ల దందా

**-రేషన్ సరుకులను అధిక ధరలకు విక్రయిస్తున్న వైనం**

**-కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**విడపనకల్లు, జనవరి 1 ప్రభాతవార్త**



ఎండియు వాహనం

ప్రభుత్వ రేషన్ పంపిణీ వ్యవస్థలో మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (ఎండియు) వాహనాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. అయితే మండలంలో మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ ఆపరేటర్ల చేతివాటాలు వెలుగులోకి వస్తున్నాయి. లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ వాహనాలను ప్రవేశపెట్టింది. వాటి బాధ్యతను నిరుద్యోగ యువతకు అప్పగించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను కొందరు ఎండియు ఆపరేటర్లు దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సబ్సిడీ ధరలకు అందించాల్సిన కందిపప్పు, చక్కెర వంటి నిత్యావసరవస్తువులను అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపణలు గ్రామీణ ప్రాంతాల నుండి వస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులకు నిత్యావసర వస్తువులు సబ్సిడీ ధరలకు అందిస్తున్నప్పటికి ఈ వ్యవస్థలో ఎండియు ఆపరేటర్ల తీరుపై తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ దుకాణాల్లో కందిపప్పు కిలో 67 రూపాయలు, చక్కెర అర కిలో 17 రూపాయలకు అందించాల్సి వుంది. అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కార్డుదారులకు కిలో చక్కెర 13,50 రూపాయలకు అందించాల్సి వున్నా ఆపరేటర్లు అధిక ధరకు అమ్ముతూ రేషన్‌దారులను మోసగిస్తున్నారు. సర్కారు నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధరకు చక్కెర, కందిపప్పు అమ్ముతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు అర కిలో చక్కెర 17 రూపాయలు అమ్మాలంటే ఆపరేటర్లు 20 వసూలు చేస్తున్నారు. అదేవిధంగా కందిపప్పు కిలో 67 రూపాయలకు అమ్మాలంటే 80 వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పలువురు రేషన్‌కార్డుదారులు తమకు సరుకుల ధరలపై ఎండియు ఆపరేటర్లు అధిక మొత్తాన్ని వసూలు చేస్తూన్నారని ఆరోపిస్తున్నారు. చక్కెర అర కిలో 20 రూపాయలు, కందిపప్పు కిలోకు 80 రూపాయలు వసూలు చేస్తుండడం గమనార్హం. అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమాలకు పాల్పడుతున్న ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రేషన్ సరుకులు తీసుకునే ప్రతి కార్డుదారులకు రశీదులు ఇవ్వాలని, దీనివల్ల అక్రమాలను నిరూపించడం సులభమవుతుందని సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొందరు దుర్వినియోగం చేస్తున్నందున ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించి కార్డుదారులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## రోడ్లపై మురికి నీరు..

**ఇబ్బందులు పడుతున్న ప్రజలు...**

**సత్య సాయి జిల్లా వైద్యము జనవరి 2 ప్రభాతవార్త..**



రోడ్డుపై పారుతున్న మురికి నీరు

కొత్తచెరువు మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, నిర్మాణాలు పూర్తి కాక సగంలో ఆగిపోవడంతో రోడ్లపై మురికి నీరు ఉప్పొంగిపొర్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో వేణుగోపాల్ స్వామి కాలనీ వీధుల్లో మట్టి రోడ్లు కావడంతో నివాసాల ముందు డ్రైనేజీ సౌకర్యం లేక మురుగునీరు రోడ్లపై పారుతోందని స్థానికులు వాపోతున్నారు. కాలనీ మధ్యలోనే నీళ్లు పేరుకుపోయి ఎక్కడికక్కడ మురికినీటి గుంతల్లా మారాయని వీటివల్ల దోమలు వృద్ధి చెంది, దుర్గంధంతో గ్రామాల్లో జ్వరాల బారిన పడుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యశాఖ అధికారులు , పరిసరాల పరిశుభ్రత పరిశీలించక పోవడంతో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే విషయాన్ని ముందస్తుగా గుర్తించాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే విష జ్వరాలు, డెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, అనునిత్యం ఎవరో ఒకరు వ్యాధుల బారిన పడి ఉంటామని కాలనీవాసులు గోడు వెళ్ళబోసుకుంటున్నారు. ఎవరైనా మృత్యువాత పడితే తప్ప ఆరోగ్య శాఖ అధికారులు ఆ మురికి నీటిపై లార్వా నివారణ మందులు చల్లుతారే తప్ప గుంతలను పూర్తిగా మూసి వేయించే పరిష్కారం ఏ ఒక్క అధికారి, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి ఫలితం లేకపోయింది అన్నారు. పత్రికలలో కథనాలు ప్రచురించినప్పుడు మాత్రం వైద్య చికిత్సలు అందిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయితీ అధికారులు, వైద్య శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అపరిశుభ్రమైన నీరు రోడ్లపై పారకుండా శాశ్వతమైన పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**విడపనకల్లు, జనవరి 2 ప్రభాతవార్త**



కొత్త మోటర్‌ను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

మండలంలోని పాల్తూరు గ్రామ పంచాయతీలోని గాజులమల్లాపురం గ్రామ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో గ్రామ సర్పంచు బ్యాలారాణి నేతృత్వంలో పాత మోటర్ స్థానంలో కొత్త మోటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పయ్యావుల సోదరులు, మండల నాయకులు, గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ పయ్యావుల సోదరుల సహకారంతో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జయప్పగౌడ్, వార్డు మెంబర్ గాదిలింగ, వీరారెడ్డి, సీనప్ప, వడ్డే టేక్‌రాజ్, వన్నూరుస్వామి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 02-01-2025 PM 10:59 Page 1



# మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

- ఆకట్టుకున్న విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నమూనాలు
- నేడు జిల్లాస్థాయికు సైన్సు ఫేర్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయుడు



ఉరవకొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సైన్సు ఫేర్ దృశ్యం

**ఉరవకొండ, జనవరి 2 ప్రభాతవార్త**

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన (సైన్సు ఫేర్) అందరినీ ఆకట్టుకుంది. వైజ్ఞానిక ప్రదర్శనలో మండలంలోని దాదాపు 10 పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ఆలోచనలకు పదునుపెట్టి తయారు చేసిన వివిధ రకాల నమూనాలను ప్రదర్శించారు. నూతన నమూనాలవల్ల చేకూరే ప్రయోజనాలను సందర్శకులకు వివరించి వారి అభినందనలు పొందారు. సైన్సు ఫేర్‌లో గ్రూప్ విభాగంలో రాకెట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎస్.సుమన్ బృందం ప్రదర్శించిన ఎనర్జీ ఎఫీషియంట్ ఆఫ్ స్మార్ట్ సిటీ అంశం, వ్యక్తిగత విభాగంలో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద క్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంకు చెందిన ఎం.మాన్యశ్రీ ప్రదర్శించిన సేవ్ ఫార్మర్స్ ఫ్రమ్ ఎలక్ట్రిక్ షాక్ అంశం, ఉపాధ్యాయుల విభాగంలో ఆమిద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు ప్రదర్శించిన టీచింగ్ ఫిజిక్స్ ఈజీలీ అంశం అందరి ప్రశంసలు అందుకొని విజేతలుగా నిలిచాయి. వీరు శుక్రవారం రాప్తాడు మోడల్ స్కూల్‌లో జరిగే జిల్లాస్థాయి సైన్సు ఫేర్‌లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు హెచ్.ఈశ్వరమ్మ, పి.రమాదేవి, పాఠశాల హెచ్‌ఎం వి.అనీతకుమారి, వివిధ పాఠశాల హెచ్‌ఎంలు, సైన్సు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విస్తరణ అధికారిగా ఎస్.భరత్‌రాజు



బాధ్యతలు చేపట్టిన ఏఈఓ ఎస్.భరత్‌రాజు

**ఉరవకొండ, జనవరి 2 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల వ్యవసాయ విస్తరణ అధికారిగా (ఏఈఓ) ఎస్.భరత్‌రాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇన్ సర్వీస్‌లో ఉంటూ ఉన్నత విద్య బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసుకొని తిరిగి ఏఈఓగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఏడీఏ పద్మజ, ఏవో శుభకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఏఈఓ ఎస్.భరత్‌రాజు విలేఖరులతో మాట్లాడుతూ నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ పంటల సాగులో సలహాలు, సూచనలను అందించడం జరగుతుందన్నారు.

## నింబగల్లులో భక్తిశ్రద్ధలతో ఇరుముడి మహోత్సవం



ఇరుముడి అనంతరం గ్రామంలో జరిగిన ఊరేగింపు

**ఉరవకొండ, జనవరి 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పుష్యమాస తదియ గురువారం అయ్యప్ప మాలదారుల ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. గ్రామ నడిబొడ్డులోని శివాలయం సమీపంలోగల డ్రామా షెడ్డులో జరిగిన కార్యక్రమంలో గురుస్వాములు కోటేశ్వరరావు, ధనుంజయ దాదాపు 50 మంది మాలదారులకు ఇరుముడి కట్టారు. అనంతరం అయ్యప్పస్వామికు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరుముడి కట్టుకున్న మాలదారులతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఇరుముడి కట్టుకున్న మాలదారులు వివిధ వాహనాల్లో హరిహరసుతున్ని దర్శించుకొని ఇరుముడి సమర్పించడానికిగాను శబరిమలకు పయణమయ్యారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**శెట్టూరు, జనవరి 2 ప్రభాతవార్త**



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కుందుర్పి మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుందుర్పిలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఎంఈఓ ఓబుళపతి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శోభన్‌బాబు, చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయులు బొమ్మయ్య, సీనియర్ నాయకులు బిసి తిమ్మప్ప, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు ఈరప్ప కె.సంగప్ప, రామప్ప, అధ్యక్షులు మంజునాథ్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, జి.రవి, వన్నూరుస్వామి, శ్రీనివాసులు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మధ్యాహ్నబోజనం తనిఖీ.

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 02 ప్రభాతవార్త:**



మధ్యాహ్నబోజనాన్ని తనిఖీ చేస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

పట్టణంలోని చిక్కప్పా పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ఎలా ఉందో అని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు గురువారం పరిశీలించారు. ఏ పాఠశాలలు అయినా కానీ విద్యార్థులకు సరైన వసతికి సదుపాయం మరియు బోధన సదుపాయంతో పాటు ఇతర సమస్యలు ఏమున్నా సురేంద్ర బాబుకి తెలియజేసిన వెంటనే పరిష్కరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మహేష్, ఇతర మెంబెర్స్ మన్సూర్, తన్వీర్, విజయ్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థుల ప్రతిభ...

**కణేకల్లు, జనవరి 02 ప్రభాతవార్త:**



సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

కణేకల్లు పట్టణంలో గురువారం బాలుర ఉన్నత పాఠశాల నందు సైన్స్ ఎగ్జిబిషన్ డవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అన్ని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరు పాల్గొన్నారు. విద్యార్థులు తమ తమ అనేక రకాల ప్రాజెక్టులను కళ్ళకు కట్టినట్లుగా తమ ప్రతిభను బొమ్మల రూపంలో సైన్స్ ద్వారా పాఠశాల విద్యార్థులు అందరికి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వన్ లక్ష్మణ మరియు ఎంఈఓ 2 భవానిశంకర్, రాజేష్, లక్ష్మీకాంత్ ఇతర ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# నూతన ఏడాదిలో ప్రజల రక్షణకు కొత్తగా పోలీస్ మార్క్ కనిపించాలి

**ఎమ్మెల్యే మాజీ మంత్రి నీ కలసి శుభాకాంక్షలు తెలిపిన పోలీసులు**

**పుట్టపర్తి టౌన్ జనవరి 2 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే, మాజీ మంత్రికి బొకేలు అందజేస్తున్న పోలీసులు





2025 నూతన సంవత్సరంలో న్యాయం కోసం వచ్చిన ప్రజల పక్షాన పోలీసులే న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. ఈ నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా అనంతపురం శివారు ప్రాంతంలోని పల్లెనివాసంలో ఉన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నీ సత్యసాయి జిల్లా అదనపు ఎస్పీ అర్ల శ్రీనివాసులు తోపాటు పుట్టపర్తి నియోజకవర్గ సబ్ డివిజన్ డిఎస్పీ విజయకుమార్ తో పాటు సబ్ డివిజన్ సిఐ లు, ఎస్ఐ లు ,పోలీసులు , ప్రభుత్వ అధికారులు , నియోజవర్గ ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పల్లె కుటుంబ సభ్యులకు మొక్కలు బహుమతి గా అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడే ఉన్న కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి నీ సత్యసాయి జిల్లా ,పుట్టపర్తి పోలీసులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు ప్రశాంత వాతావరణం గడిపేలా పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో పుట్టపర్తి నియోజకవర్గం లో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించి నేరాలు జరగకుండా చూడాలని కోరారు. పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమని ఈ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అత్యంత పగడ్బందీగా రక్షణ ఏర్పాట్లు చేసేలా పోలీస్ వ్యవస్థ పటిష్టంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇకపై పోలీసులలో కొత్త మార్పు కనిపించాలని అందుకు అవసరమైన సహాయ సహకారాలు తమ నుంచే కాక ప్రభుత్వం నుంచి పోలీస్ శాఖకు ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను అన్ని విధాలుగా భ్రష్టు పట్టించారని ఈ కూటమి ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థకు గౌరవం పెంచేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పోలీస్ అధికారులకు స్వేచ్ఛను ఇచ్చినట్లు తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం ఉందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనే నిదర్శనం అన్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా పోలీసులు ప్రజల పక్షాన న్యాయం కోసం పనిచేయాలని ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్లో పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండడం వల్లే ప్రస్తుతం నేరాల రేటు తగ్గడానికి కారణం అన్నారు. అనంతరం పుట్టపర్తి నియోజకవర్గం నుంచి పలువురు ప్రజాప్రతినిధులు టిడిపి,బిజెపి, జనసేన కుటుంబ సభ్యులు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ,పల్లె అభిమానులు తదితరులు పల్లె నివాసానికి తరలివచ్చి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు పల్లె కృష్ణ కిషోర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ లు నరేంద్ర రెడ్డి, సురేష్, ఇందిరా, సునీత, ఎస్సైలు లింగన్న, మల్లికార్జునరెడ్డి, వెంకట్ నారాయణ,దాదా పీర్, కృష్ణమూర్తి, శ్రీరాములు, సూర్యనారాయణ , వారి పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**-హాజరైన మండల విద్యాధికారులు ఎర్రిస్వామి, తిమ్మప్ప**

**ఉరవకొండ, జనవరి 2 ప్రభాతవార్త**

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ గురువారం



యుటీఎఫ్ డైరీ, క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు ఎర్రిస్వామి, తిమ్మప్ప ఉపాధ్యాయులు

వజ్రకరూరు మండల శాఖ ఆధ్వర్యంలో జరిగింది. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జరిగిన కార్యక్రమానికి మండల విద్యాధికారులు ఎర్రిస్వామి, తిమ్మప్పలు ముఖ్య అతిథులుగా హాజరుకాగా యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్పచౌదరి, కార్యదర్శి శేఖర్, ఇతర బాధ్యులు, ఉపాధ్యాయులతో కలిసి వారు డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు ఎర్రిస్వామి, తిమ్మప్ప మాట్లాడుతూ యుటీఎఫ్ విద్య, ఉపాధ్యాయ సంక్షేమానికి పాటుపడుతోందని గతంలోవున్న సౌలభ్యాలు తిరిగి పొందడానికి కృషి చేయాలని అన్నారు. యుటీఎఫ్ డైరీలో అనేక ఉపయోగకరమైన జీవోలు, ఉపాధ్యాయ లోకానికి అవసరమైన సమాచారం పొందుపర్చబడిందన్నారు. జిల్లా సహాధ్యక్షులు రామప్ప చౌదరి మాట్లాడుతూ జనవరి 5,6,7,8 తేదీల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో యుటీఎఫ్ 17వ విద్యా వైజ్ఞానిక మహాసభలు జరుగుతున్నాయని వాటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్య, గౌరవ అతిథులుగా హాజరవుతున్నా రన్నారు. జిల్లా కార్యదర్శి శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల్లో మొదటి రెండు రోజులు 5,6 తేదీల్లో విద్యా వైజ్ఞానిక మహాసభ ఓపెన్ సెషన్ ఉంటుందని దానికి ఎక్కువ మంది హాజరు కావాలని, 7,8 తేదీల్లో జరిగే డెలిగేషన్ సెషన్‌కు డెలిగేట్స్ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొనకొండ్ల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వేణుగోపాల, కేజీబీవీ ప్రత్యేకాధికారి ధనలక్ష్మి, యుటీఎఫ్ మండల అధ్యక్షులు పావన మురళి, సహాధ్యక్షులు శ్రీదేవి, కార్యదర్శులు రామచంద్ర, శాలెం, మల్లేశ్వరి, వెంకటేశులు, గోవిందప్ప, అశోక్‌కుమార్, రంగస్వామి, శ్రీనివాసులు, దాసునాయక్, వేణు, లక్ష్మీనారాయణ, సుధారాణి, శోభ, విజయలక్ష్మి, అరుణ, భాగ్యరేఖ, రోజా హాఫీ జున్నీసా, కౌలస్య, పూలబాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అమిలినేనికి శుభాకాంక్షలు తెలిపిన ఆర్డీఓ



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్డీఓ

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 02 ప్రభాతవార్త:**

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబుకి ఆయన స్వగృహంలో కళ్యాణదుర్గం డివిజనల్ రెవెన్యూ అధికారి వసంతబాబు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా కే.తిప్పేస్వామి.

**కణేకల్లు, జనవరి 02 ప్రభాతవార్త:**



ఎన్నికైన అధ్యక్షున్ని సన్మానిస్తున్న సభ్యులు

కణేకల్లు భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షునిగా కే.తిప్పే స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కణేకల్లు మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల అధ్యక్ష ఎన్నికను నిర్వహించారు. ఇందులో భాగంగా కే.తిప్పేస్వామిని మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రిటర్నింగ్ ఆఫీసర్‌గా హీరోజీరావు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా తిప్పారెడ్డిలు ఎన్నికలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మల్లయ్యచౌదరి, బూత్ అధ్యక్షులు మీసాల రవి, క్రాంతికుమార్‌యాదవ్, సత్యనారాయణరెడ్డి, తిమ్మారెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, విజయకుమార్, నాగభూషణం, రాజన్న, భజరంగదళ్ రమేష్, వన్నూరుస్వామి, హనుమంతరెడ్డి, బసవరాజు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**బుక్కపట్నం జనవరి 2 ప్రభాతవార్త**

బుక్కపట్నం ఉన్నత పాఠశాల నందు ఎంఈఓ వన్ గోపాల్ నాయక్ ఎంఈఓ 2 మోహన్ బాబు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఎస్ టి యు డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పిఆర్సి ఆలస్యం అవుతున్నందున 30శాతం ఐఆర్ ప్రకటించాలని, సరెండర్ లీవ్ క్యాష్ చేసుకునే అవకాశం కల్పించాలని ,2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ పట్టింపజే యాలని, అలాగే సిపిఎస్ రద్దు చేయాలని ,అర్హత గల స్కూల్ అసిస్టెంట్ లకి ప్రధానోపాధ్యాయులు మరియు జేఎల్ ప్రమోషన్లు ఇవ్వాలని ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్లు ఆంగ్లం తెలుగు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకర్ నారాయణ ఎస్ టి యు నాయకులు రామాంజనేయులు సత్యప్ప భాస్కర్ చౌదరి ఓబులేసు మరియు ఉపాధ్యాయులు ప్రమీలమ్మ మంజులమ్మ వనజమ్మ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఏపిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**శెట్టూరు, జనవరి 2 ప్రభాతవార్త**

ఏపిటిఎఫ్ శెట్టూరు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఎంఈఓచే నూతన సంవత్సర క్యాలెండర్, డైరీను ఆవిష్కరింప చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ.. మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయుటలో ఏపిటిఎఫ్ ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణ, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు ఈరన్న, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రవి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు విజయ్‌కుమార్, మురళీలు సీనియర్ నాయకులు ఎర్రిస్వామి, బషీర్, శ్రీనివాసులు, నాగరాజు, నాయకులు వీరభద్ర, ఓబులేసు, సిద్దార్థ, మల్లికార్జున, మంజునాథ, కుళ్లాయిస్వామి, గంగిరెడ్డి, సిద్ధగంగప్ప, నగేష్, చంద్రశేఖర్, ఉమామహేష్ షాషవలి, బాబావలి, గోవింద్‌నాయక్, వీరభద్ర, కృష్ణకుమార్, ఉష, వేదావతి, స్వప్న, విజయలక్ష్మి, పద్మావతమ్మ, సునీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రొద్దం ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఎస్ఎస్సి మోడల్ పేపర్ వితరణ

**రొద్దం జనవరి 2 ప్రభాతవార్త.**



పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ ను అందిస్తున్న మాజీ జెడ్పిటిసి చిన్నప్పయ్య.

పదవ తరగతి చదువుతున్న 68 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ పవన్ కుమార్ మాజీ జడ్పిటిసి చిన్నపయ్య ల సౌజన్యంతో ఎస్ఎస్సి మోడల్ పేపర్స్ ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా చిన్నపయ్య యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్లు మాట్లాడుతూ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి లను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో కుమారుడు ఈ పవన్ కుమార్ ప్రతి ఏటా విద్యార్థుల భవిష్యత్తుకు బీజం వేస్తూ వారికి మాడల్ పేపర్స్ అందిస్తున్నారని పాఠశాలలో చదివే విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏడాది మోడల్ పేపర్స్ ఉన్న ప్రచురణ నిర్వహిస్తూ మండల పేపర్లో రూపకల్పన నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో రూపొందించబడి తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అన్ని ప్రాజెక్టులు ఉండే విధంగా తయారుచేసి అందించడం జరిగిందని ఈ మోడల్ పేపర్ ని గ్రామీణ విద్యార్థుల శ్రేయస్సుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు అంతేకాకుండా మీరు బాగా చదివి కనిపించిన తల్లిదండ్రులకు చదువు చెప్పే గురువులకు మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయభాస్కర్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి సి నరేష్ యుటిఎఫ్ నాయకులు నారాయణస్వామి మారుతి గంగాధర్ ముత్యాలప్ప రమేష్ వెంకటేశులు నాగార్జున తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా పుష్పయాగం

**హిందూపురం టౌన్ జనవరి 02 ప్రభాతవార్త**



పుష్పయాగం నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వెలసిన శ్రీ శ్రీనివాస దేవాలయం లో గురువారం పుష్పయాగం ఘనంగా నిర్వహించారు గోవింద మాలాధారణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు పుష్పయాగంలో స్వామివారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు పూజా కార్యక్రమాల అనంతరం ఆలయంలో మహా మంగళహారతి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

## పార్టీ వ్యతిరేకులపై అధిష్టానానికి ఫిర్యాదు

**బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి**

**హిందూపురం టౌన్ జనవరి 02 ప్రభాతవార్త**



అంజలి రమేష్ రెడ్డి

హిందూపురం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షురాలిగా హిందూపురం మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డిని ఆ పార్టీ నాయకులు మంగళవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎంపిక చేసిన విషయం తెలిసిందే బిజెపి మరో వర్గానికి చెందిన నాయకులు గురువారం హిందూపురం పట్టణంలో భారతీయ జనతా పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ జరిగిన సమావేశం అని బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి స్పష్టం చేశారు పార్టీ వ్యతిరేకులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిలకు వారిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## బిజెపి గ్రామీణ మండల కన్వీనర్ ఎంపిక.

**పుట్టపర్తి రూరల్ జనవరి 02 ప్రభాతవార్త :**

పుట్టపర్తి బిజెపి గ్రామీణ మండల కన్వీనర్ గా రెండవసారి భాస్కర్ రెడ్డినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి డాక్టర్ రాఘవేంద్ర నివాసం వద్ద,ఆర్ఓ కొండమరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి రాజారెడ్డి, డాక్టర్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమావేశం నిర్వహించి నాయకులంతా ఏకగ్రీవంగా గతంలో పనిచేస్తున్న గ్రామీణ మండల కన్వీనర్ ని తిరిగి ఎన్నుకున్నారు. ఇటీవల జిల్లా నాయకులు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో, పార్టీ అభివృద్ధికి చురుగ్గా పనిచేసిన నేపథ్యంలో బిజెపి పార్టీ నీ గ్రామీణ ప్రాంతాల్లో బలపరిచేందుకు కృషి చేస్తున్నందుకు గుర్తింపుగా మరోసారి ఈ అవకాశం కల్పించినట్లు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు హరికృష్ణ, సుదర్శన్ నాయుడు, ముద్దల మహానంద, చంద్ర, శివానాయక్, శుభహాన్, రాము, గంగాద్రి ,నారాయణరెడ్డి, వెంకట నాయుడు ,డాక్టర్ విక్రమ్ ,వెంకటేశు , భాస్కర్ రెడ్డి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసి ఆయనను అభినందించారు.ఫోటో రైట్ అప్ సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## వార్త నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**పావగడ, జనవరి 2 ప్రభాతవార్త**



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

వార్త దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సమాజ సేవకుడు ఎగువపల్లి నాని నూతన సంవత్సరం 2025 వార్త క్యాలెండర్‌ను సమాజ సేవకుడు నాగేంద్ర రావ్( ఎగువపల్లి నాని) గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వార్త దినపత్రిక ముందుంటుందన్నారు. ప్రజలకు ప్రభుత్వాధికారులకు వార్తపత్రిక అనుసంధానంగా పని చేస్తుందన్నారు. ప్రజాస్వామ్య పునరుద్దరణ కోసం వార్త పత్రిక చేసిన సేవలు ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పావగడ కేయూడబ్ల్యూజె ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీనివాసులు, కేయూడబ్ల్యూజే జిల్లా డైరెక్టర్ నాగేంద్రలు ఉన్నారు.

## ఆముదపు పంటను తిన్న గొర్రెలు రైతు ఆవేదన

**కళ్యాణదుర్గం రూరల్ జనవరి 2 ప్రభాతవార్త**



ఆముదపు పంటను తింటున్న గొర్రెలు

మండల పరిధిలోని కోడిపల్లిలో రైతు బసవరాజు కు చెందిన పొలంలో భరత్ కు చెందిన గొర్రెలు ఆమ్ముద పంటను తిన్నాయి. గొర్రెలు ఆముదం పంటను తినడం వల్ల రెండు లక్షలు నష్టం సంభవించినట్లు రైతు బసవరాజు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బసవరాజు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పొలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పెద్దిరెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్మన్

**హిందూపురం జనవరి 2 ప్రభాతవార్త**



పెద్దిరెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం రీజినల్ కోఆర్డినేటర్ ఎంపీ మిథున్ రెడ్డిలను హిందూపురం మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరి తిరుపతి వెళ్ళి పెద్దిరెడ్డిని నివాసంలో కలిశారు. అదేవిధంగా మిథున్ రెడ్డిని పార్టీ కార్యాలయంలో కలిసి విషెస్ చెప్పారు.

## ఎస్ఎంసి కమిటీ సభ్యులకు శిక్షణా కార్యక్రమం

**గుడిబండ, జనవరి 2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ రవిచంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులు,ఎస్ఎంసి సభ్యుల విధులు,బాధ్యతల గురించి అవగాహన కల్పించారు.అలాగే పాఠశాల అభివృద్ధికి అవసరమైన భౌతిక,మౌలిక వసతులను కల్పించాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు బంగారులింగ,రాజేష్,అశోక్ కుమార్,జయరామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి కమిటీ చైర్మన్ లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ

